ఆదిలాబాద్ వార్త
ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
సోమవారం 8, మే 2023 | 8 పేజీలు

## అన్న తమ్ముల కుటుంబానికి అండగా ఉంటా

... ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



8వ పేజీలో...

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :** కౌటాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన బెండారే నాందేవ్, బెండారే వాగు అనే ఇద్దరి అన్నదమ్ముల ఇండ్లు శనివారం అర్థరాత్రి ప్రమాదవశాత్తు కాలి బూడిద కావడంతో ఆదివారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బాధిత కుటుంబాలను పరామర్శించారు.



# జిల్లాలో ప్రశాంతంగా జరిగిన నీట్ పరీక్ష

2 లో..

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త**

జిల్లాలో జరిగిన నీట్ పరీక్ష ప్రశాంతంగా సాగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సెవెన్‌హిల్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి సిసి కెమెరా రూమ్, పరీక్ష కేంద్రం పరిసరాలను పరిశీలించారు.



# దళిత బంధులో..... చేతి వాటం

2 లో..



- గొర్రెల లబ్దిదారుల గోల్‌మాల్, గొర్ల మంద ఒకటే లబ్దిదారులు పలువురు
- అధికార పార్టీ నాయకుల, అధికారుల కనుసన్నల్లో దోపిడి
- పేరుకే పది లక్షలు దళిత కుటుంబానికి అందింది నాలుగు లక్షలే...?
- లబ్ది దారులులో అసంతృప్తి, ప్రభుత్వంపై మండిపడుతున్న స్థానిక ప్రజలు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

దళితుల అభివృద్ది కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన దళిత బంధు పథకం ఎమ్మెల్యేలకు, వారి అనుచరులతో పాటు పలువురు అధికారులకు కాసుల పంట పండించిందనే ఆరోపణలు వెల్లువెతున్నాయి. మంచిర్యాల జిల్లాలో దళిత బంధు పథకం పక్కదారి పట్టింది. ఈ పథకం పక్కదారి పట్టకుండా చర్యలు చేపట్టాల్సిన అధికారులు, అధికార పార్టీ నాయకులు అవినీతికి దారులు వేసి అడ్డదోలుగా దోచుకున్నారట.




# అంతరించిపోతున్న అటవీ సంపద

2 లో..

- ఉపాధి కోల్పోతున్న గిరిజనులు
- సహజమైన వీరి జీవనశైలికి అడవుల నరికివేత గొడ్డలి పెట్టు
- ప్రకృతితో మమేకమైన వీరి జీవనం, ప్రస్తుతం పట్టణాలకు పరుగు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

అడవుల్లో సహజ సిద్దంగా లభ్యమవుతున్న పండ్లు మొర్రి, తునికి, పాల పండ్లు, నేరేడు జీడిమామిడి, పరికిపండ్లు, ఇప్ప పువ్వుల పుట్టతేనే సేకరణ వేసవిలో గిరిజనులకు ఆదాయ వనరులు, మారుమూల అటవీ ప్రాంత ప్రజలకు వేసవి కాలం అడవుల్లో లభించే పండ్లే ప్రధాన జీవనోపాధి, అటవీ ప్రాంతాల్లో ఈ కాలంలో పలు రకాల పండ్లు లభిస్తాయి.



వివరాలు 2 లో..

# శిథిలావస్థలో... ఆస్పత్రి భవనం

పెచ్చులుడుతున్న స్లాబ్ భయాందోళనలో వైద్య సిబ్బంది, రోగులు శంకు స్థాపనకే పరిమితమైన ఆస్పత్రి భవన నిర్మాణం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఏండ్ల కింద నిర్మించిన ప్రభుత్వాసుపత్రి భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆస్పత్రి పై కప్పు తరచూ పెచ్చులుడుతూ వైద్యులు, రోగులపై పడుతున్నాయి. కొత్త భవనం నిర్మాణం శంకు స్థాపనకే పరిమితమైంది. కొత్త భవనం నిర్మించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవడం లేదు.వర్షాకాలం వచ్చిందంటే ఆస్పత్రిల్లో ఉన్న జనాల పరిస్థితి మరి గోరంగా తయారవుతుంది.



# శిథిలావస్థలో ఆస్పత్రి భవనం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటిపేజ తరువాయి :** మండల కేంద్రంలో ఎండ్ల కింద నిర్మించిన ప్రభుత్వాసుపత్రి భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆస్పత్రి పై కప్పు తరచూ పెచ్చులు దుతూ వైద్యులు, రోగులపై పడుతున్నాయి. కొత్త భవనం నిర్మాణం శంకు స్థాపనకే పరిమితమైంది. కొత్త భవనం నిర్మించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవడం లేదు.వర్షాకాలం వచ్చిందంటే ఆస్పత్రిల్లో ఉన్న జనాల పరిస్థితి మరి గోరంగా తయారవుతుంది. ఇందులో గర్భిణుల పరిస్థితి అయితే మరీ ఘోరం. రెండు, మూడు రోజులు వర్షం పడిందా గదుల్లో ఉన్న బెడ్ సీట్లపై ఉన్న పేషంట్లపై కూడా వర్షపు నీళ్లు పడుతూనే ఉంటాయి. అది ఎప్పుడు కూలుతుందో అన్న భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని మండల వాసులు అదే ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఎన్నో రోజుల నుంచి మండల వాసులు కొత్త ఆస్పత్రి



భవనం కట్టించాలని వేడుకున్నారు. అయితే తలమడుగు మండల ప్రభుత్వ ఆరోగ్య భవనానికి రూ.1కోటి 56లక్షలు నిధులు మంజూరయ్యాయి. గత నాలుగు నెలల క్రితం అంటే జనవరిలో హడావిడిగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు నూతన భవన నిర్మాణం పనుల భూమి పూజను చేశారు.కానీ నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటికీ పనులు ప్రారంభించక పోవడం గమనార్హం. కొత్త భవనం మంజూరు అయింది తొందర నిర్మాణం చేపడితే అన్ని వసతులు ఉంటే ఆరోగ్యవంతంగా ఉండటానికి ఎంతగానో ఉపయోగపడుతుందని భావించిన మండల వాసుల పరిస్థితి అయోమయంలో పడ్డారు. తలమడుగు మండలంలో ఆదివాసీ గిరిజన ప్రజలు ఎక్కువగా ఉన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. ప్రతి రోజు కష్టపడి ఏదో ఒక పని చేస్తూ జీవనం సాగించే ప్రజలే ఎక్కువ అనారోగ్య బారిన పడితే ప్రయివేట్ ఆస్పత్రికి వెళ్లి చూపించుకొని స్తోమత కూడా లేదు. అలాంటి వాళ్లకు ఈ నూతన భవనం త్వరలో పూర్తయితే సంతోషంగా ఆస్పత్రిలో ఎటువంటి డబ్బులు లేకుండా చూయించుకునే వాళ్లు కానీ వాళ్ల ఆశలు మొత్తం ఆడియాశలు చేస్తున్నారు. ఎండలు కొట్టే సమయంలోనే నూతన భవన నిర్మాణం పనులు ప్రారంభించలేదు. రాబోయేది వర్షాకాలం ఇక పనులు మొదలు పెడతారు వచ్చే ఎండాకాలం వరకు ప్రజలు ఇబ్బంది పెడుతూనే ఉంటారో చూడాలిగా. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా పట్టించుకోని ఆస్పత్రి నూతన భవన నిర్మాణం పనులు మొదలు పెట్టే విధంగా చూస్తారో లేదో మరి చూడాల్సిందే.

### జిల్లాలో ప్రశాంతంగా జరిగిన
# నీట్ పరీక్ష

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటిపేజ తరువాయి :**జిల్లాలో జరిగిన నీట్ పరీక్ష ప్రశాంతంగా సాగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సెవెన్‌హిల్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి సిసి కెమెరా కూమ్, పరీక్ష కేంద్రం పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీట్ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ సిబిఎస్ఈ స్టేట్ ఉన్నత పాఠశాలలు, శ్రీ ఉపోదయ ఉన్నత పాఠశాల, ట్రినిటి ఉన్నత పాఠశాల, సెవెన్ హిల్స్ ఉన్నత పాఠశాల, జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల మౌంట్‌కార్మెల్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని, పోలీసు, రెవెన్యూ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడంతో పాటు పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నామని, పురపాలక శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం బిఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో అంతరాయం లేని ఇంటర్‌నెట్ సేవలు అందించడం జరిగిందని తెలిపారు.

# దళిత బంధులో చేతివాటం?

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజ తరువాయి :** మంచిర్యాల నియోజకవర్గంలో దండేపల్లి మండలం వెలుగనూరు గ్రామానికి వెళ్లి దళిత బంధు పథకం ద్వారా లబ్ది పొందిన పేదలను అడుగితే వారి ఎలా దగావడ్డారో పూసగుచ్చినట్టు వివరిస్తారు. మండలంలో అనేక గ్రామాలు ఉన్నప్పటికీ వెలుగనూరు గ్రామానికి మాత్రమే 32 యూనిట్లను మంజూరు చేశారు. అందులో మూడు మినీ డైరీఫామ్‌లు కాగా 20గొర్రెల యూనిట్లు ఉన్నాయి. మిగిలిన యూనిట్లు వివిధ వాహనాలు, సెంట్రింగ్ మెటీరియల్ అందించారు.

**-గొర్రెలను అమ్మినోడే కొనుక్కుని పోయాడు...**

వారు గొర్రెల కాపరులు కాదు. వారికి గొర్రెల పెంపకం అసలే తెలియదు. వారి ఇండ్లల్లో మేపేవారు కూడా లేరు. కానీ దళిత బధు పథకంలో వారికి గొర్రెల యూనిట్లు అందజేశారు. పథకంలో లబ్దిదారుల ఎంపిక నుంచి మొదలుకుని తిరిగి గొర్రెలను అమ్మడం, కొనడం వరకు పక్కా పథకం వేశారు. దళితబంధు దరఖాస్తు, యూనిట్లు కొటేషన్ తదితరాలను దగ్గర ఉండి మరి చూసుకున్నారు. సంతకాలు పెట్టుడు మాత్రమే లబ్దిదారులు వంతు అంతా వారే నడిపారు. చివరకు అట్టహాసంగా 20 మందికి గొర్రెల



యూనిట్లు అందజేశారు. ఐతే గొర్రెలను వ్యాన్‌లో తీసుకుని వచ్చిన వారే నాలుగు రోజులు అదే గ్రామంలో ఉండి భద్రంగా చూసుకున్నారు. ప్రతి రోజూ ఆరు బయట మేపారు. ప్రభుత్వం నుంచి డబ్బులు అందగానే ఒప్పందం ప్రకారం వాటాలు వేసుకుని లబ్దిదారులకు అందజేసిన గొర్రెల మందను 2లక్షలకు కొనుక్కుని అదే వాహనంలో వెళ్లారు. ఇది మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లి మండలం వెలుగనూరులో జరిగిన తతంగం. ఇది మచ్చుకు మాత్రమే ఇలా జిల్లా అంతటా జరిగినట్లు సమాచారం. ఏ ఒక్క లబ్దిదారుని వద్ద ఒక్కగొర్రె కూడా లేదు. దీనిపై ఆయా గ్రామాల్లో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**(దళిత బంధు పథకం ద్వారా ఒక యూనిట్‌కు 36 గొర్రెలు అందజేశారు. షెడ్ వేసుకోవడానికి ఒక లక్ష రూపాయాలు అందజేశారు. ఈ పథకంలో ఎంపిక చేసినందుకు ఆ కుటుంబం నుంచి కొంత సొమ్ము ఆశించారు. స్థానిక నాయకులు ఆ తర్వాత పది లక్షల విలువ కట్టి 36 గొర్రెలను అందజేశారు. గొర్లు తెచ్చినోడే నాలుగు రోజులు ఊరిలోనే ఉండి మేపుకుని ప్రభుత్వం నుంచి డబ్బులు అందంగానే 2లక్షలకు లబ్దిదారుడి నుంచి కొనుక్కుని పోయాడు. ఇందులో అధికారులు, నాయకులు అందరూ వాటాదారులే...?)**

**-అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి..**

దళిత బంధు పథకాన్ని నిజమైన అర్హులకు, పేదవారైన దళితులకు వర్తింపజేయాలి. అధికారులు, రాజకీయ నాయకులు దళితుల స్థితిగతులను బట్టి లబ్దిదారులను ఎంపిక చేయాలి. పథకం నిర్వీర్యం కాకుండా ఎమ్మెల్యేలు, ఎంపీలు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఐతే ఇక్కడ సీను రివర్స్ అయ్యింది. అధికారులు, నాయకులు కలిసి, నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి దోపిడికి తెగడ్డారనే ఆరోపణలు వస్తున్నాయి. దళి తులను దగా చేసి వారికి అందాల్సిన సొమ్ము నొక్కేశారని దళిత సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఒకసారి దళితబంధు పథకం వచ్చాక మరే ఇతర ప్రభుత్వ పథకాలు పొందడానికి అనర్హులు అని తెలుసుకుంటున్న లబ్దిదారులు, అవినీతికి పాల్పడిన వారిపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్రంగా విచారణ జరిపించాలి. అవినీతి అధికారుల పై క్రిమినల్ కేసులు పెట్టడంతో పాటు, అవినీతిలో పాలుపంచుకున్నా ప్రజాప్రతినిధుల వివరాలు వెల్లడించేసి ప్రభుత్వానికి నివేదించాలని దళిత సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

### బాధిత కుటుంబానికి
# ఆర్థిక సహాయం అందజేత

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంకు చెందిన ఇతరవేణి రమేష్ కుటుంబానికి ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పలు దాతలు సేకరించిన విరాళాలని పోస్ట్ ఆఫీస్ ఫిక్స్ డిపాజిట్ రూపంలో అందజేశారు. ఈ మేరకు మండల ముదిరాజ్ సంఘం ద్వారా 33 వేలు, ముదిరాజ్ యువత విభాగం ద్వారా యూత్ అధ్యక్షులు 23,500, యువ చైతన్య ఫౌండేషన్ ద్వారా కీసర గణేష్ 17,450, టౌన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోయిల మల్లేష్ 5000 మొత్తం 74 వేల రూపాయలు స్థానిక పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేసిన పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ నర్సయ్య, మండల ముదిరాజ్ యూత్ సంఘం అధ్యక్షులు దొంతరవేణి శేఖర్, కోయిల మల్లేష్, గంగ నర్సయ్య, బొజ్జ గంగాధర్, గాజుల అనిల్, లవ కుమార్, గంగిపల్లి దినేష్, గడువు అంజి తదితరులు పాల్గొన్నారు.

### అంతరించిపోతున్న అటవీ సంపద,
# ఉపాధి కోల్పోతున్న గిరిజనులు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజ తరువాయి :**అడవుల్లో సహజ సిద్ధంగా లభ్యమవుతున్న పండ్లు మొర్రి, తునికి, పాల పండ్లు, నేరేడు జీడిమామిడి, పరికిపండ్లు, ఇప్ప పువ్వుల పుట్టతేనే సేకరణ వేసవిలో గిరిజనులకు ఆదాయ వనరులు, మారుమూల అటవీ ప్రాంత ప్రజలకు వేసవి కాలం అడవుల్లో లభించే పండ్లే ప్రధాన జీవనోపాధి, అటవీ ప్రాంతాల్లో ఈ కాలంలో పలు రకాల పండ్లు లభిస్తాయి. అటవీ సమీపగ్రామాల్లోని గిరిజనులు తెల్లవారుజామున అడవికి వెళ్లి వివిధ రకాల పండ్లను సేకరించి గ్రామాల్లో విక్రయిస్తారు. పాల, మొర్రి, తునికి, పరికి, నేరేడు, జీడి మామిడి, ఇప్ప పువ్వులతో పాటు తునికాకు, చీపురు పుల్లలను సేకరిస్తారు. మొర్రి, తునికి, పరికి, కర్కాయలు, ఇప్ప పువ్వులతో పాటు తునికాకు, చీపురు పుల్లలను సేకరిస్తారు. మండు వేసవిలో సహజసిద్ధంగా లభించే అడవి పండ్లు అందరికి ఆరోగ్యాన్ని పంచుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని వాంకిడి, కెరమెరి, ఆసిఫాబాద్, తిర్యాణి, జైనూర్, ఉట్నూర్, సిర్పూర్(టి), చింతలమానేపల్లి, పెంచికలపేట మండలాల్లో విస్తరించి ఉన్న అడవుల్లో వేసవి కాలంలో అటవీ పండ్లతో పాటు తునికాకు, చీపురు లాంటి అటవీ ఉత్పత్తులను గిరిజనులు నెలరోజుల పాటు సేకరించి ఆదాయం పొందుతారు. అటవీ ప్రాంతంలో పాలపండ్లు, మొర్రిపండ్లు, తునిక నేరేడు, మొర్రి పలుకులు(సార పప్పు), తునికి పండ్లు, ఇప్పపువ్వు విరివిగా లభ్యమవుతుంటాయి.

**-అడవే గిరిజనులకు ఉపాధి మార్గం...**

అటవీ ప్రాంతంలో లభించే పలు రకాల పండ్లు, అటవీ ఉత్పత్తులు గిరిజనులకు ఆదాయవనరులుగా ఉన్నాయి. అటవీ ప్రాంతంలో సేకరించిన వీటిని సాయంత్రం వేళల్లో సమీప గ్రామాల్లో, మండల కేంద్రాల్లో విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. వేసవి కాలంలో సుమారు 45 రోజుల పాటు లభించే ఈ అటవీ ఉత్పత్తులను గిరిజనులు సేకరించి రోజుకు రూ.300నుంచి రూ.500వరకు సంపాదించుకుంటున్నారు.

**-అటవీ ఉత్పత్తుల సేకరణలో పొంచి ఉన్న ప్రమాదాలు...**

గిరిజనులు తెల్లవారు జామున 4నుంచి 4 ప్రాంతంలో గ్రామాల సమీపంలో అడవికి వెళ్లి వివిధ రకాల పండ్లు సేకరించి క్రమంలో ప్రమాదాల బారిన పడిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి. పండ్లను సేకరిస్తున్న క్రమంలో ఒక్కోసారి అడవిపందులు, ఎలుగుబంట్లు, పాముల నుంచి ప్రమాదాలు ఎదురవుతాయి. ఇలాంటి సమయంలో పలువురు గాయపడిన సంఘటనలు అనేకం పండ్లను తెంపే సమయంలో చెట్లపై నుంచి పడిపోయి గాయాలపాలవుతుంటారు.

**-అంతరిస్తున్న వివిధ రాకల పండ్లు..**

అయితే అడవులు రాను రాను అంతరించి పోతుండడంతో వివిధ రకాల పండ్లు దొరకడం లేదు. దీంతో అనేక వ్యయ ప్రయాసాలకు కోర్చి సేకరించిన స్వంతంగా ఏర్పాటు చేసుకున్న కొలమానాలతో పండ్లను చిన్న గ్లాస్‌కు రూ.15-20, వాటర్ గ్లాస్‌కు రూ.50కి విక్రయిస్తున్నారు. అయినప్పటికి కొద్ది రోజుల పాటు సహజసిద్ధంగా లభించే ఈ పండ్లతో ఆరోగ్యానికి మేలు. ఇవి తీపిదనంతో నిండి పోషక విలువలు కలిగి ఉంటాయి. ఆరోగ్యానికి మేలు జరుగుతుండడంతో జనం కొనుగోలు చేస్తున్నారు. మారుమూల ప్రాంతంలో ఉన్న గిరిజనులు అడవిలో సేకరించిన పండ్లను పట్టణాలలో, బస్తీలలో, అక్కడక్కడా ప్రధాన రహదారి పై విక్రయిస్తారు. ఐతే అడవులు అంతరించి పోవడం లాభాపేక్షతో పండ్ల చెట్లను నరకడం మొదలైన కారణాలతో సహజ సిద్ధంగా విరివిగా లభించే పండ్లు నేడు అంతరించి పోతున్నాయి.

**-ఐటీడీఏ అధికారులు ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలి..**

జిల్లాలో ఉన్న ఐటీడీఏ పరిధిలో వీరు అమ్ముకునేందుకు సరైన మార్కెట్ లేకపోవడంతో, వారి ఉత్పత్తులను బయట మార్కెట్లో, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల వెంబడి, అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రకృతి సిద్ధంగా లభించే పనులు మాత్రమే కాకుండా వీరు తయారు చేసిన అనేక రకాల ఉత్పత్తులను కూడా బయట అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వాటికి సరైన ధర రాక వాళ్ళ కష్టానికి సరిపడా పైకం అందడం లేదు. బయట దళారుల చేతుల్లో మోసపోవాల్సి వస్తుంది.

## ఘనంగా సాయిబాబా వార్షికోత్సవం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలో సాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం సాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా ఆలయంలో హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత పుల్లూరి మల్లేశం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని జడ్పిటిసి నాగం కుమార్, జడ్పిటి మాజీ చైర్పర్సన్ తుల ఉమ, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్, నాయకులు చెలుకల తిరుపతి, లింగాల మల్లయ్య, చిలుక పెంటయ్య, సిరికొండ శ్రీనివాస్, పులి సత్యం, రాకేష్, తదితరులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## గ్రంథాలయోద్యమకారుడికి ఘన సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త :




గ్రంథాలయ ఉద్యమంలో విశేష కృషి చేస్తున్న వేములవాడ పట్టణానికి చెందిన వీరగోని ఆంజనేయులుగౌడ్‌ని ఆదివారం వండర్ బుక్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదు త్యాగరాయగాన సభలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులు అభిమానులు, ప్రజల సమక్షంలో శాలువా కప్పి, జ్ఞాపికతో పాటు సర్టిఫికెట్ అందజేశారు. సొంత నిధులతో ఇంటినే గ్రంథాలయంగా మార్చి దాదాపు రెండు లక్షలకు పైగా సాహిత్య పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు సిద్దమయ్యే విద్యార్థులకు సైతం నాణ్యమైన మెటీరియల్‌ను అందుబాటులో ఉంచి వీరగోని ఆంజనేయులుగౌడ్ సమాజ సేవ చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వండర్ బుక్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ బాధ్యులులు బింగి నరేందర్‌గౌడ్, జడ్జి మధుసూదన్‌రావు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## నిరుపేద దళిత బిసి మైనారిటీలకు దళిత బంధు కేటాయించాలి

**- దళిత బంధు ఆత్మగౌరవ సంక్షేమ సంఘం నాయకులు గణేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని దళితులతోపాటు నిరుపేద బిసి మైనార్టీ వర్గాలకు కేటాయించాలని దళిత బంధు ఆత్మగౌరవ సంక్షేమ సంఘం నాయకులు మోరే గణేష్ డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ దళిత బంధు పథకాన్ని టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు, వారి బంధువులకు, స్నేహితులకు కేటాయిస్తున్నారని, సరైన విధానం కాదని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చొరవ తీసుకొని నిరుపేద దళితులతోపాటు బిసి మైనార్టీలలో నిరుపేదలకు దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని, ఈ విషయంపై గోదావరిఖనిలో పర్యటిస్తున్న మంత్రి ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకపోతే తీవ్ర నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. ఈ నెల 29న తమ సంఘం ఆవిర్భావ సభ ఏర్పాటు చేస్తున్నామని, ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు హరీష్, మేరుగు శ్రీకాంత్, ఆంజనేయులు, శ్రావణ్, సుప్రియ, అశ్విత, స్వాతి, రాణి, కావ్య తదితరులున్నారు.

## తెలంగాణ భరోసా సభకు తరలిన బీఎస్పీ నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త :



హైదరాబాదులోని సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన తెలంగాణ భరోసా సభకు రుద్రంగి మండల కేంద్రం నుండి ఆదివారం 100 మంది బీఎస్పీ శ్రేణులు తరలివెళ్లారు. బిఎస్పీ మండల అధ్యక్షులు కట్కూరి శంకర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయావతి నేతృత్వంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సారథ్యంతో బీఎస్పీ పార్టీ బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీమ ండల ఉపాధ్యక్షుడు గుడిసె గంగరాజం, మండల ప్రధాన కార్యదర్శి దేశవేణి భూమేశ్, మండల కోశాధికారి సుంచు అనిల్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు కాదాసు మహేందర్, వేములవాడ నియోజకవర్గ కోశాధికారి దయ్యాల ఉదయ్, నాయకులు కట్కూరి రమేష్, పోసు తిరుపతి, కాదాసు అరుణ , దయ్యాల సాగర్, ఎనగందుల సతీశ్, లింగాల రవి, తర్రె గణేష్, సుంచు హరీష్, బడుగు సంజీవ్, లింగాల దేవరాజ్, దయ్యాల ప్రసాద్, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆడ కూతురి పెండ్లికి చేయూత

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దొనికెని మల్లవ్వ-ఎల్లం యాదవ్ కూతురు దీపిక వివాహానికి బిజెపి నాయకులు లగిశెట్టి శ్రీనివాస్ చేయూతనిచ్చారు. గురువారం జరగాల్సిన పెండ్లికి తనవంతు సాయంగా పుస్తె మట్టెలు, గాజులు, పెండ్లిచీర ఆదివారం అందజేశారు. ఆడ కూతురు పెళ్లికి చేయూతనిచ్చిన బిజెపి నాయకులు లగిశెట్టి శ్రీనివాస్‌కు కుటుంబీకులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ధమ్మ శ్రీనివాస్‌రెడ్డి, మద్దుల రాజిరెడ్డి, శ్రావణ్ కుమార్, తోకల దేవదాస్, అన్వేష్, శ్రీనివాస్, రాజు, ప్రణయ్, రాములుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సింగరేణిలో ప్రతీ కార్మికునికి 250 గజాల స్థలాన్ని కేటాయించాలి

**- ఎస్‌సిఇయు రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో ప్రతీ కార్మికునికి 250 గజాల స్థలాన్ని కేటాయించాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి ఏడాది సింరగేణి కార్మికులు పన్నుల రూపంలో వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. సాధారణ ప్రజలకు డ బుల్ బెడ్ రూం ఇండ్లు ప్రకటిస్తున్న ముఖ్యమంత్రి సింగరేణి కార్మికులకు కూడా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి పర్యటనలో సింగరేణి కార్మికుల విషయంలో స్పష్టమైన ప్రకటన చేయాలని, ప్రతి సింగరేణి కార్మికుడికి 250 గజాల స్థలం లేదా క్వార్టర్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కోలిండియా వేతనాలు అమలు చేయాలనీ, జీవో నెంబర్ 22 అమలు కోసం సింగరేణి యాజమాన్యం వినతిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు వేల్పుల కుమారస్వామి, సారయ్య, వేణుగోపాల్, ఉపేందర్, లక్ష్మినారాయణ, ఒదెలు, అరవింద్, సమ్మయ్య తదితరులున్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామంలో పోచమ్మ బోనాల పండుగ ఆదివారం ఘనంగా జరిగింది. ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఇంటికొక బోనాన్ని డప్పు చప్పుళ్ల మధ్య పోచమ్మ తల్లికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బిజెపి రాష్ట్ర నాయకురాలు, మాజీ జడ్పీ చైర్పర్సన్ తుల ఉమ గ్రామ మహిళలతో కలిసి బోనం ఎత్తుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, ఎంపిటిసి మ్యాకల గణేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మోకిలే దేవేందర్, నాయకులు ముస్కు అజయ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేములవాడకు ఆర్టీసీ బస్సులు నడిపించాలి

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి ఆర్టీసీ బస్సు నడిపించాలని టిఆర్ఎస్ నాయకులు ముద్రకోల వెంకటేశం వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును కోరారు. మర్రిమడ్ల, వట్టిమల్ల, బావుసాయిపేట బండపల్లి గ్రామాల మీదుగా వేములవాడకు బస్సు నడిపిస్తే మంచి ఆదాయం వస్తుందని తెలిపారు. బస్సులు లేకపోవడంతో 10, 12 మందితో ఆటోలో వేములవాడకు ప్రయాణం చేయాల్సి వస్తుందని దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అలాగే మర్రిగడ్డ గ్రామంల మీదుగా బస్సు నడిపిస్తే చందుర్తికి మండల కేంద్రానికి వెళ్లడానికి అవకాశం ఉంటుందని వెంకటేశం కోరారు. బస్సులు నడిపించడానికి ఎమ్మెల్యే స్పందించినట్లు వెంకటేశం తెలిపారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చందుర్తి, ప్రభాతవార్త :



రుద్రంగి జిల్లా పరిషత్ పాఠశాలలో 2002-2003 విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపైకి వచ్చి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గణేష్, మల్లేశం, రాజు, కిశోర్, తిరుపతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామానికి చెందిన సంస్కృతిక కళాకారుడు గుగ్గిళ్ళ పర్శరాం తండ్రి గత కొన్ని రోజుల క్రితం చనిపోగా వారి కుటుంబ సభ్యులను మాజీ జడ్పీటీసీ, ఎంపీటీసీ కోడి అంతయ్య పరామర్శించారు. ఈ మేరకు పర్శరాం కుటుంబ సభ్యులకు అంతయ్య ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇంట్లో కుటుంబ పెద్దను కోల్పోవడం చాలా బాధాకరమని అంతయ్య విచారం వ్యక్తం చేశారు.

## ఛలో హైదరాబాద్ సభకు తరలిన నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త

డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో ఏర్పాటు చేసిన తెలంగాణ భరోసా సభకు కోరుట్ల నియోజకవర్గ బీఎస్పీ నాయకులు తరలివెళ్లారు. ఈ సభకు ముఖ్యాతిథిగా బెహన్ జీకుమారీ మాయవతి రావడంతో పెద్ద సంఖ్యలో నాయకులు వెళ్లినట్లు బీఎస్పీ కోరుట్ల మండలాధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శనిగారపు ప్రశాంత్, జగిత్యాల జిల్లా ఆర్గనైజేషన్ భత్తుల లక్ష్మణ్, గోరుమంతుల సురేష్, ముక్కెర నాగరాజు, రాజేందర్, అశోక్, అరవింద్, అచ్యుత్, వెంకటేష్, లకృతి, నిఖిల్ తదతరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలి

**-గ్రూప్-4 ఉద్యోగులుగా గుర్తించాలి**
**-బెల్లంపల్లి సభలో రాష్ట్ర మంత్రి కేటిఆర్ ప్రకటన చేయాలి**
**-ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి యూనియన్ కార్యాలయంలో ఏఐటి యూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్య దర్శులు 10 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. వారిని రెగ్యులర్ చేస్తూ గ్రూప్ 4 ఉద్యోగులుగా గుర్తించి ప్రొబిషనరీ కాలాన్ని సర్వీస్‌లో కలుపుతూ రేపు బెల్లంపల్లి సభలో కేటీఆర్ ప్రకటన చేయాలని కోరుతున్నాం. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఏప్రిల్ 2019న విధులలో చేరారు. మూడు సంవత్సరాలు ప్రొబిషనరీ కాలం అనంతరం రెగ్యులర్ చేసి గ్రూప్ 4 ఉద్యోగులుగా గుర్తిస్తామని చెప్పి మళ్లి మూడేళ్ల తర్వాత జీవో నెంబర్ 26 తీసుకొచ్చి మరో ఏడాది ప్రొబేషనర్ పీరియడ్ పెంచారు 13.04.2023తో ప్రభుత్వం పెంచిన 4 సంవత్సరాల ప్రొబిషనరీ కాలం ముగిసింది. అయినా వారికి ఎలాంటి స్పష్టమైన ప్రకటన లేక ఏప్రిల్ 28 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారు. కేటీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేస్తూ గ్రూప్ 4 ఉద్యోగులుగా గుర్తిస్తున్నట్లు కేటీఆర్ ప్రకటన చేయాలని ఏఐటీయూసి డిమాండ్ చేస్తుంది అన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ పంచాయతీ




కార్యదర్శులను అందరిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలి. ఇప్పటికి మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియమాకాలు చేపట్టాలి. జీవో నెం:317 వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు పరస్పర బదిలీలకు అవకాశం కల్పించాలి. పై విషయాల పట్ల కేటీఆర్ స్పష్టమైన ప్రకటనకు పరిమితం కాకుండా అధికారికంగా జివో విడుదల చేయాలని ఏఐటీయూసి ఈ రాష్ట్ర మంత్రి కేటీఆర్‌ను డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు ఎండీ అక్బర్ అలీ, దాగం మల్లేష్, కారూకురి నగేష్, ఇప్పకాయల లింగయ్య, సలేంద్ర సత్యనారాయణ, తిరుపతి గౌడ్, మహేష్, డిఆర్ శ్రీధర్, సంపత్, లింగయ్య, చిలుక రాంచెందర్‌లు పాల్గొన్నారు.

# కుంగిపోయిన వంతెన

**వరద దాటికి తెగిపోయిన పెండల్‌వాడ రహదారి**
**- దృష్టి సారించని అధికారులు, ప్రజాప్రతినిధులు**

జైనథ్, ప్రభాతవార్త:






మండలంలోని తరోడ గ్రామ సమీపంలో సాత్నాల వాగుపై గల అంతర్రాష్ట్ర రహదారిపై బ్రిడ్జి కుంగిపోయి మూడు నెలలు గడుస్తోంది. ఈవంతెన మీదుగా జైనథ్, బేల మండలాల ప్రజలు రాకపోకలు నిర్వహిస్తారు.ఇటీవల కురిసిన వర్షాలకు సాత్నాల వాగుపై నిర్మించిన పెండల్‌వాడ బ్రిడ్జి వర్షాలకు తెగిపోయింది.దీంతో పెండల్‌వాడ, కౌట, సాంగ్వి, అనంతపూర్, దీపాయిగూడ, నిరాల, జైనథ్, తర్ణం గ్రామాల ప్రజలకు ప్రయాణికులకు వర్షం పడితే రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రత్నామ్నాయ రహదారులపై దృష్టి సారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## అన్న తమ్ముల కుటుంబానికి అండగా ఉంటా

**... ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**


కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి :** కౌటాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన బెండారే నాందేవ్, బెండారే వాగు అనే ఇద్దరి అన్నదమ్ముల ఇండ్లు శనివారం అర్థరాత్రి ప్రమాదవశాత్తు కాలి బూడిద కావడంతో ఆదివారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బాధిత కుటుంబాలను పరామర్శించారు. బాధితుల కుటుంబానికి చెరో రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తహసీల్దార్‌తో మాట్లాడి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం వచ్చేలా కృషిచేస్తానని ప్రభుత్వం ఇచ్చే ఇండ్లను కూడా ఇస్తానని ఇరు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే భరో కల్పించారు. రానున్న రోజుల్లో ఇరు కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటానని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా వెంటనే సహాయ చర్యలలో పాల్గొన్న గ్రామ సర్పంచ్, గ్రామ యువకులను , గ్రామస్థులను, నాయకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఎమ్మెల్యే వెంట కౌటాల ఎంపీపీ బసర్‌కర్ విశ్వనాథ్, పార్డి మండల అధ్యక్షుడు ఆదె వసంత్‌రావు, గ్రామ సర్పంచ్‌లు ఆదె శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి సుబ్బసాయి, కృష్ణ, నాయకులు మధుకర్, పున్నయ్య, లెండుగురె శంకర్, డబ్బ బాపు, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



గ్రామ అభివృద్ధి నిధులు మంజూరు చేయా లని గ్రామ స్థులు ఎమ్మెల్యే ఆత్రం సక్కును కోరారు. ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో తిర్యాని మండలం లోని మంగి,తాల్లపేట గూడ ప్రజలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామా లలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలోని జంగుబాయి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం కొసం షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామ ప్రజలు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## రుద్రాభిషేకం పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :




పట్టణంలోని బాలాజీ నగర్‌లో నివాస ముంటున్న వ్యాపారవేత్త కొడిపాక సతీష్ భార్గవి నివాసంలో వేద పండితులచే ఆదివారం మహాన్యాస పూర్వక రుద్రా భిషేకం నిర్వమించారు. ఈ రుద్రాభిషేకంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నాణ్యతగా నిర్మాణ పనులు

**... ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

కెరమెరి, ప్రభాతవార్త :



వంతెన నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. మండలంలోని సాంగ్వి,కర్వేతగూడ గ్రామాల మధ్య రెండు కోట్ల 50 లక్షలతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులకు ఆదివారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అతి తక్కువ సమయంలో వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దుర్పతబాయి, ఎంపిపి మోతిరాం, వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం,సింగిల్ విండో చైర్మన్ శంకర్, సర్పంచ్‌లు తొడసం జగన్నాథ్‌రావు, జ్ఞానేశ్వర్, లాల్‌సావ్, ఎంపిటిసి సకారం, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రఘుపతి రావుకు అయ్యప్ప గురు సేవా పురస్కార్ అవార్డు

నస్పూర్, ప్రభాతవార్త



నస్పూర్ పట్టణానికి చెందిన బీర్పూర్ రగుపతి రావుకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ(ఏబీఏపీ) అయ్యప్ప గురు సేవా పురస్కార్ అవార్డు ప్రధానం చేసింది. ఆదివారం హైదరాబాద్‌లో ఏబీఏపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి గురు స్వాముల సంఘం, ఏబీఏపీ కన్ క్లేవ్ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాస్, జాతీయ కార్యదర్శి బాలాంజనేయులు, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాచర్ల రమేష్, రాష్ట్ర అధ్యఓఉడు బేతి తిరుమల్ రావులు అయ్యప్ప సేవా గురు పురస్కార్ అవార్డును బీర్పూర్ రఘుపతి రావుకు ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో గత 25 సంవత్సరాలుగా నస్పూర్‌లో అయ్యప్ప స్వామి సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సామూహిక పడిపూజ కార్యక్రమాలు తదితర సేవలు చేపట్టినందుకు గురు సేవా పురస్కార్ అవార్డు ప్రధానం చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్క అయ్యప్ప స్వామి అయ్యప్ప ధర్మ ప్రచారాన్ని, అయ్యప్పతత్వాన్ని ప్రచారం చేస్తూ, ఆధ్యాత్మిక జీవితం గడిపేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లం రాజు, కోశాధికారి గంగాధర్, సహాయ కార్యదర్శి రాజేశ్ గౌడ్, రీజియన్ కార్యదర్శి తోట ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కొండు నర్సింహరావు, ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సంపత్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, బి. రాజేశం పాల్గొన్నారు.

## నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్‌లో షాపింగ్‌మాళ్ల ఏర్పాటుకు స్థల పరిశీలన

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఖాళీగా ఉన్న స్థలాన్ని కమర్షియల్ షాపింగ్ మాల్‌లకు కేటాయించాలని గతంలో మున్సిపల్ అధికారులు చేసిన ప్రయత్నాలను గతంలో ఉన్న డిపో మేనేజర్ అడ్డుకోవడంతో పాటు ఆయనపై అనేక కేసులు పెట్టారు. జిల్లా మంత్రి చెప్పినా మేనేజర్ వినలేదు. దీంతో మేనేజర్‌పై అధికార పార్టీకి చెందిన కొందరు అక్రమ కేసులు పెట్టించారు. అధికారమే అండగా చూసుకుని మళ్లీ నిర్మల్ బస్టాండ్‌లో ఆర్టీసీ స్థలాన్ని కమర్షియల్ షాపింగ్ మాళ్లకు కేటాయించాలని ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్‌తో మాట్లాడి షాపింగ్‌మాల్‌కు పిలిపించు కున్నట్లు తెలిసింది. కానీ ఆర్టీసీ స్థలాలను లీజుల పేరుతో ఆక్రమించు కుంటున్నారన్న డిపో మేనేజర్ గతంలో దీనిపై పోరాటంచేసిన ఫలితం శూన్యమైంది. ఎట్టి



పరిస్థితుల్లో షాపింగ్ మాల్ చేపట్టాలని ఒత్తిడి పెరగడంతో ఆదివారం రోజున ఆర్టీసీ బస్టాండ్‌లో కమర్షియల్ స్థలాన్ని విజయ్ కుమార్ సిటిఎం మార్కెటింగ్, అధికారి హైద రాబాద్ పరి శీలించారు. బస్టాండ్‌లో గల ఖాళీ స్థలాన్ని వ్యాపారానికి ఇవ్వడానికి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎన్.సాయన్న, అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్, స్టేషన్ మేనేజర్ జిఎస్ నారాయణలు పాల్గొన్నారు.